**పోలీస్ కమీషనర్  కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.02-01-2022.**

# <u>నూతన సంవత్సరం సందర్భంగా గ్రామ/వార్డు సచివాలయ మహిళా పోలీసు మరియు మహిళా మిత్ర సభ్యులతో సమావేశమై వారికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన పోలీస్ కమీషనర్ గారు.</u>

ది.02.01.2022వ తేదీన విజయవాడ నగర  పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో గ్రామ/వార్డు సచివాలయ మహిళా పోలీసు మరియు మహిళా మిత్ర సభ్యులతో సమావేశమై నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలలోని స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లు మహిళా పోలీసులు మరియు మహిళా మిత్ర సభ్యులతో కలసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించడమైనది.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు అక్కడకు విచ్చేసిన అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, విజయవాడ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో గ్రామ/వార్డు మహిళా పోలీసు, పోలీస్ వారితో కలసి చక్కగా పని చేస్తున్నారని, దిశ మొబైల్ యాప్ యొక్క ఆవశ్యకత దానిని డౌన్లోడ్ చేసుకునే విధానం మొదలగు విషయాలను గురించి ఇంటింటికి వెళ్ళి ఆండ్రాయిడ్ ఫోన్‌లలో డౌన్లోడ్ చేయించడం మరియు ఆ యాప్‌ను ఏవిదంగా ఉపయోగించాలో తెలియజేయడం జరిగిందని, అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు, అనుమానాస్పదమైన కొత్త వ్యక్తులు, నేరస్థులు, రౌడీల కార్యకలాపాలు, దొంగలు, దొంగ సొత్తు కొనేవారు మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు గురించి పూర్తి సమాచారం సేకరించడం, ఈ మధ్య కాలంలో విజయవాడ నగరంలో సంచలనం కల్గించిన చెడ్డీ గ్యాంగ్ ముఠా సభ్యుల గురించి పోలీస్ స్టేషన్ పరిధిలలో అపార్ట్ మెంట్ వారితో సంమావేశాలు ఏర్పాటు చేసి వారి ఫొటోలను చూపించి అవగాహన కల్పించి ప్రజలలో భయాన్ని పోగొట్టడం వంటి కార్యక్రమాలను పోలీస్ వారితో కలసి చేయడం అభినందనీయం అని ముమ్మందు ఇదే స్ఫూర్తితో పని చేయాలన్నారు.

అనంతరం పోలీస్ కమీషనర్ గారు ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ/వార్డు మహిళా పోలీస్ మరియు మహిళా మిత్ర సభ్యుల యొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారికి వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, పోలీస్ వ్యవస్థతో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, ఐ.పి.ఎస్., వెస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ బాబురావు, ఐ.పి.ఎస్., స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి. శ్రీ కె.వి.వి.ఎన్.వి.ప్రసాద్, దిశ పోలీస్ స్టేషన్ ఏ.సి.పి. శ్రీ వి.వి.నాయుడు, సౌత్ ఏ.సి.పి. శ్రీ వెంకటేశ్వర్లు మరియు ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, సిబ్బంది  పాల్గొన్నారు.

--x--